TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : సంచిక : 52 14- 5 - 2024 మంగళవారం పేజీలు : 6 వెల.4/-

# ఏపీలో జోరుగా

- రాయలసీమ, పల్నాడులో ఘర్షణలు
- పలు చోట్ల ఈవీఎంలు మొరాయింపు
- నగర, పట్టణాలలో తగ్గిన పోలింగ్ శాతం
- గ్రామాల్లో మాత్రం పోటెత్తిన ఓటర్లు



ఏపీలో 25 లోక్ సభ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ కొనసాగుతున్నది. 25 పార్లమెంటు నియోజకవర్గాలకు 454 మంది, 175 అసెంబ్లీ స్థానాలకు 2వేల 387 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా 4 కోట్ల 14 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 46వేల 389 పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కొనసాగుతుంది.పల్నాడు, రాయలసీమలలో వైసీపీ, టీడీపీల మధ్య ఘర్షణల నేపధ్యంలో కొంత సేపు అంతరాయం మినహా పోలింగ్ సజావుగా జరుతుంది.ఇక అరకు, పాడేరు, రంపచోడవరంలో నాలుగు గంటల వరకే పోలింగ్ ముగియగా,, పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ జరగనుంది. మిగిలిన ప్రాంతాలలో ఆరు గంటల వరకు పోలింగ్ ను అనుమతించనున్నారు.. ఏజెన్సీ ప్రాంతాలలో పోలింగ్ నాలుగు గంటలకే ముగియగా, మిగిలిన ప్రాంతాలలో సాయంత్రం ఆరు గంటల వరకు అనుమతించనున్నారు.

ఏపీలో 4 గంటల వరకు పోలైన ఓట్ల శాతం.

జిల్లాల వారిగా..

| | |
|---|---|
| అల్లూరి సీతారామ రాజు మన్యం | 51.3 |
| అనకాపల్లి | 60.2 |
| అనంతపురం | 50.6 |
| అన్నమయ్య | 42.6 |
| బాపట్ల | 54.1 |
| చిత్తూరు | 59.2 |
| కోనసీమ | 58.2 |
| తూర్పు గోదావరి | 48.4 |
| ఏలూరు | 52.4 |
| గుంటూరు | 49.9 |
| కాకినాడ | 38.2 |
| కృష్ణా | 41.5 |
| కర్నూలు | 56.24 |
| నంద్యాల | 57.2 |
| ఎన్టీఆర్ | 36.8 |
| పల్నాడు | 56.2 |
| పార్వతీపురం | 51 |
| ప్రకాశం | 50 |
| నెల్లూరు | 42.3 |
| శ్రీసత్యసాయి | 51.5 |
| శ్రీకాకుళం | 63.02 |
| తిరుపతి | 54.2 |
| విశాఖపట్నం | 45.8 |
| విజయనగరం | 52.3 |
| పశ్చిమ గోదావరి | 58.4 |
| కడప | 59.2 |




# నల్ల బంగారం పక్కదారి

- ఇటుక బట్టీలపై సింగరేణి దాడులు
- బొగ్గు అక్రమాలపై సింగరేణి సీరియస్ యాక్షన్
- తనిఖీల్లో పట్టుబడ్డ 50 టన్నుల బొగ్గు నిల్వలు
- ఇద్దరిపై కాటారం పోలిష్టేషన్‌లో ఫిర్యాదు

**భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధి విలాసాగర్ వద్ద ఉన్న ఇటుక బట్టీలకు సింగరేణి బొగ్గు వాడుతున్నట్టు తెలుస్తోంది. ఈ బొగ్గును అనుమతులు లేకుండా అక్రమంగా తరలించి పెద్ద ఎత్తున నిల్వ చేసినట్లు సింగరేణి సెక్యూరిటీ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఆదివారం రాత్రి రామగుండం, భూపాలపల్లి సింగరేణి సెక్యూరిటీ అధికారులు తమ సిబ్బందితో మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇటుక బట్టీల వద్ద సుమారు 50 టన్నుల బొగ్గు నిల్వ ఉండటంతో పట్టుకున్నారు. నిర్వాహకులు కానీ,, అక్కడ పనిచేస్తున్న వారు కానీ దీనికి సంబంధించిన రశీదులు చూపక పోవడంతో అక్కడే ఉన్న ఇద్దరిని కాటారం పోలిష్టేషన్ కు తరలించి ఫిర్యాదు చేశారు. అనంతరం రామగుండం సింగరేణి అధికారులు ఈ బొగ్గు వారికి ఎక్కడి నుండి వచ్చింది, కొనుగోలు చేశారా..తస్కరించారా? ఏ ప్రాంతానికి చెందిన గ్రేడ్ బొగ్గు అనే విషయం తెలుసుకునేందుకు శాంపిల్స్ తీసుకుని టెస్ట్ కు పంపించారు.

**చంద్రాపూర్ నుంచి తీసుకొచ్చినట్టు నకిలీ రశీదులు**

గోదావరిఖని పరిధిలో ఓ కాంట్రాక్టర్ ద్వారా బొగ్గు పక్కదారి పట్టినట్లు సమాచారంతో అధికారులు అనుమానిస్తూ ఆ కోణంలో వివరాలు సేకరిస్తున్నట్లు విశ్వనీయ సమాచారం. బట్టి నిర్వహించే వారు చంద్రాపూర్ లో బొగ్గు కొనుగోలు చేసినట్లు రసీదులు సమర్పించినట్లు తెలిసింది. సింగరేణి అధికారులు మాత్రం అంత దూరం నుండి అంత వ్యయం వెచ్చించి ఇటుక బట్టిలకు బొగ్గు ఇక్కడికి తెచ్చే అవకాశం లేదనే కోణంలో వివరాలు సేకరిస్తున్నారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకునేందుకు సింగరేణి అధికారులు ముందుకు వెళుతున్నారు. ఈ విషయమై సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ ను సోమవారం వివరణ కోరగా.. విలసాగర్ లో ఇటుక బట్టిలో బొగ్గు నిల్వలు తమ సెక్యూరిటి అధికారులు పట్టుకున్నది వాస్తవమేనని దీనిపై పూర్తి విచారణ చేస్తున్నామని తెలిపారు.

## దాడులు, హత్యాయత్నాలతో ఓటమిని ఒప్పుకున్నారు

- ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు

ఏపీలో పోలింగ్ కొనసాగుతున్న తీరుపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ అడ్డంకుల్ని అధిగమించి మరీ ప్రజలు ఓటింగులో పాల్గొనడం అభినందనీయం అన్నారు. మండుటెండలను లెక్కచేయకుండా ప్రజలు ఓటింగ్ లో పాల్గొంటుండడం హర్షణీయమని వెల్లడించారు. ఇక, ఓటమి భయంతో మాచర్ల, రైల్వే కోడూరు, పుంగనూరులో వైసీపీ పేట్రేగిపోయిందని చంద్రబాబు మండిపడ్డారు. "సిరా చుక్క పడాల్సిన చోట రక్తపు చుక్కలు పడేలా చేశారు. క్యూలైన్‌లో రమ్మన్నందుకు తెనాలిలో అన్నాబత్తుని శివకుమార్ దాడి దుర్మార్గం. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరు.

**వైసీపీ వ్యతిరేకత కనిపించింది..**

శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీ వ్యతిరేక పవనాలు స్పష్టంఓటమి ఖాయమని నిర్ధారణ కావడంతో అల్లర్లకు తెగబడుతున్నారు. ఐదేళ్ల దౌర్జన్యకాండను ఎన్నికల వేళ కూడా కొనసాగిస్తున్నారు. దాడులు, హత్యాయత్నాలతో ముందస్తుగానే ఓటమిని ఒప్పుకున్నారు. పుంగనూరు, మాచర్ల, రైల్వేకోడూరు, మైదుకూరు, ఆముదాలవలస, తాడికొండలో కూటమి ఏజెంట్లపై దాడి దుర్మార్గం. తక్కెల్లపాడు పోలింగ్ స్టేషన్లో ఎస్సీ మహిళలపైకి ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య కారుతో దూసుకు రావడం హేయం. బాధ్యులపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. పోలింగ్ ప్రారంభమైనప్పటికీ జగన్ రెడ్డి పేరుతో ఓటర్లకు ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి. యర్రగొండపాలెంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. నరసరావుపేటలో ఎంపీ అభ్యర్థి కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి వాహనాలపై దాడి చేశారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన కుమారుడు ఓటర్లను బెదిరించారు. ఆముదాలవలసలో తమ్మినేని సీతారాం అర్ధాంగి రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తున్న వారిపై ఎన్నికల కమిషన్‌లు చర్యలు తీసుకోవాలి" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

## ఓటెయ్యని సిటీ



- పోలింగ్‌కు దూరం దూరం..
- మిగిలిన ప్రాంత ఓటర్లలో జోష్
- తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్
- హైదరాబాద్ మినహా అన్ని చోట్ల 60 శాతానికి పైగా పోలింగ్

తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. కాగా,, రాష్ట్రంలోని మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్ల కోసం 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీప్యాట్‌లు, 44,906 కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేసారు.. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 50 మంది మహిళలు సహా మొత్తం 625మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నాలుగు గంటలకే ముగిసిది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగుతున్నది

**హైదరాబాద్‌లో ఓటర్లు దూరం**

ఇక నాలుగు గంటల వరకు అందిన సమాచారం ప్రకారం పోలింగ్ శాతం వివిధ జిల్లాలలో ఈ విధంగా ఉంది..ఎప్పటిలానే హైదరాబాద్ ప్రజలు ఓటింగ్ కు దూరంగానే ఉన్నారు..కనీసం 30 శాతం మంది ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రాల వైపు చూడలేదు.. మిగిలిన ప్రాంతాలలో ఓటింగ్ జోరుగానే కొనసాగుతున్నాది.. ఇప్పటికే 16 లోక్ సభ స్థానాలలో 60 శాతం ఓటింగ్ నమోదు కావడం విశేషం..

**అడవుల జిల్లాలో..**

మూడు గంటల వరకు ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 62.18 శాతం, నాగర్‌కర్నూల్ పరిధిలో 60 శాతం, జహీరాబాద్ పరిధిలో 63 శాతం, భువనగిరిలో 63.5, చేవెళ్లలో 54.5 శాతం, హైదరాబాద్‌లో 26.2 శాతం, కరీంనగర్‌లో 59.11 శాతం, ఖమ్మంలో 63.63 శాతం, మహబూబాబాద్‌లో 61.00, మహబూబ్ నగర్‌లో 58.24 శాతం, మెదక్‌లో 61.8 శాతం, మల్కాజ్‌గిరి పరిధిలో 36.2 శాతం, నల్లగొండలో 58.42 శాతం, నిజామాబాద్‌లో 59.03 శాతం, పెద్దపల్లిలో 57.01 శాతం, సికింద్రాబాద్‌లో 31.02 వరంగల్ పరిధిలో 54.62 శాతం పోలింగ్ నమోదైంది.

## మావోల ఇలాఖాలో పోటెత్తారు!

**ఆదిలాబాద్:** లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ పై అందరి అంచనాలు తలకిందులు అయ్యాయి. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లోని మారుమూల గ్రామీణ ప్రజలు బారుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నక్సల్స్ ప్రాబల్య ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు నడుమ సోమవారం పోలింగ్ జరగగా ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో మధ్యాహ్నం ఒంటిగంటకు 57.6%, రెండు గంటలకు 62 శాతం పోలింగ్ నమోదయింది. విద్యావంతులు అధికంగా ఉన్న పట్టణాల్లో 40% పోలింగ్ జరిగితే.. నిరక్షరాస్యత అధికంగా ఉన్న మారుమూల పల్లెల్లో ఓటు వేసేందుకు జయప్రయాసల కోర్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని 256 సమస్యాత్మక కేంద్రాల్లో, 172 మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో పారా మిలటరీ బలగాలు మోహరించి కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.

**వీడియో చిత్రీకరణ..**

ఈ ప్రాంతాల్లో పోలింగ్ జరిగే వరకు వీడియో చిత్రీకరణ ద్వారా కంట్రోల్ యూనిట్ కు వెబ్ కాస్టింగ్ అనుసంధానం చేశారు. ఆసిఫాబాద్, సిర్పూర్ టి , మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ క్లోజ్ చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకు ఆదిలాబాద్ లోక్ సభ పరిధిలో 56 శాతం పోలింగ్ జరగడం విశేషం. రాష్ట్రంలోనే అతి తక్కువగా 12 మంది అభ్యర్థులు అదిలాబాదులో పోటీ పోటీ చేస్తుండగా, రికార్డు స్థాయిలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఇక్కడే పోలింగ్ జరగడం ఓటర్ల చైతన్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. పైగా సాయంత్రం వరకు అదిలాబాద్ జిల్లాలో 32 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలతో చల్లటి వాతావరణం లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

**నాలుగు గ్రామాల్లో ఎన్నికల బహిష్కరణ**

తమ గ్రామాలకు రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పించకుండా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు గ్రామాల ప్రజలు సోమవారం పోలింగ్ ను బహిష్కరించి నిరసన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బావోజి పేటలో 371 మంది



ఓటర్లు ఉండగా కనీసం రోడ్డు సౌకర్యం కూడా కల్పించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రామస్తులంతా ఎన్నికలను బహిష్కరించారు. కడెం మండలం అల్లంపల్లి, బాబా నాయక్ తండ రెండు గ్రామాల్లో 1600 ఓటర్లు ఉండగా తమ సమస్యలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆరోపిస్తూ ఓటింగ్ ను బహిష్కరించారు. బజార్హత్నూర్ మండలం మాన్కాపూర్ మారుమూల పల్లె వాసులు సైతం మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటు వేయకుండా ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఆసిఫాబాద్ జిల్లా బోరిగామ లోను గ్రామస్తులు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని నిరసనతో పోలింగ్ కు దూరంగా ఉన్నారు. అయితే ఆర్ అండ్ బి విద్యుత్ శాఖ అధికారులు హుటాహుటిన మధ్యాహ్నం గ్రామాలకు వెళ్లి నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు.

## పాకిస్థాన్‌కు గాజులు తొడిగిస్తాం

- ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు
- బిహార్ పర్యటనలో పాక్ ఆర్థిక దుస్థితిపై విమర్శలు

పాకిస్తాన్ వద్ద వేసుకోవడానికి గాజులేమీ లేకపోతే.. తాము పాకిస్థాన్‌కు గాజులు తొడిగిస్తామని ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా.. పాక్ ఆర్థిక దుస్థితిని ఎత్తి చూపుతూ విమర్శలు గుప్పించారు. ఇటీవలి ఓ సభలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రసంగిస్తూ.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను త్వరలో స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. దీనిపై ఇండియా కూటమిలో భాగస్వామ్యమైన కశ్మీర్ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత ఫరూక్ అబ్దుల్లా విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్ చేతికి గాజులు వేసుకుని ఏమీ కూర్చోలేదని.. దాని దగ్గర అణుబాంబులు ఉన్నాయని, అవి వేస్తే భారత దేశానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు.

**కౌంటర్ ఇచ్చిన మోదీ..**

సోమవారం బీహార్‌లోని ముజఫర్‌పూర్ పర్యటించిన ప్రధాని మోదీ.. ఫరూక్ అబ్దుల్లా పేరును ప్రస్తావించకుండా గట్టి కౌంటర్ ఇచ్చారు. "పాకిస్థాన్ గాజులు వేసుకుని లేకుంటే.. మనం పాకిస్థాన్‌కు గాజులు తొడిగిద్దాం.. వాళ్లకు ఆహారమైన గోధుమ పిండి లేదు.. కరెంటు సరిగా లేదు. ఇప్పుడు వాళ్ల దగ్గర చివరికి గాజులు కూడా లేవని నాకు ఇప్పుడే తెలిసింది" అని మోదీ వ్యాఖ్యానించారు.

# ఎన్నికల పోలింగ్ నమోదు సమాచారాన్ని సత్వరమే అందించేందుకు అవగాహన పొందాలి





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(మే,12):**

మే 13 వ తేదీ సోమవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి ఓటింగ్ నమోదు శాతాన్ని సకాలంలో పంపించేందుకు అధికారులు,డాటా నమోదు సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్ సభ సాధారణ ఎన్నికలు-2024 సందర్భంగా మే 13వ తేదీన నిర్వహించే పోలింగ్ సమాచార నివేదికలు సకాలంలో జిల్లా కేంద్రానికి అందేలా మూడు సెగ్మెంట్లకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు.98- జనగాం,99- ఘన్పూర్ స్టేషన్,100- పాలకుర్తి నియోజకవర్గంలను మూడు బృందాలుగా చేసి ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తున్న పోలింగ్ ను ప్రతి రెండు గంటలకు నివేదికలు అందించేలా శిక్షణ ఇప్పించారు.ఉదయం 9గంటలకు, 11గంటలకు,అలాగే మధ్యాహ్నం 1 గంటకు,సాయంత్రం 3 గంటలకు,5 గంటలకు సకాలంలో సమాచారం అందే విధంగా సెగ్మెంట్ల వారీగా కంప్యూటర్స్ ని ఏర్పాటు చేసి జిల్లా అధికారులను పర్యవేక్షణ నిమిత్తం నియమించారు.అధికారుల ఆధ్వర్యంలో డాటా ఆపరేటర్లను ఏర్పాటు చేసి సకాలంలో నివేదికలు పంపించేలా ఈ డిస్టిక్ మేనేజర్, ఎన్.ఐ.సీ.అధికారులతో సాంకేతికపరంగా శిక్షణ ఇప్పించారు.డాటా ఆపరేటర్లను అప్రమత్తం చేసుకోవాలని నివేదికలు సకాలంలో పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,జడ్పీ సీఈవో అనిల్ కుమార్,డి.ఆర్.డి.ఓ.మొగులప్ప, ఎన్ఐసి రాంప్రసాద్,ఇడియం దుర్గారావు,మూడు నియోజకవర్గాలకు కేటాయించిన జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో రవీందర్ ఎలక్షన్ సెక్షన్ అధికారులు శ్రీనివాస్,శంకర్,సతీష్,డాటా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సి బి ఎస్ ఈ లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఎస్ఆర్ ప్రైమ్ విద్యార్థులు

**కొత్తగూడెం, మే 13, మన సాక్షి**

**గొంతుక:**



ఈరోజు సీబీఎస్ఈ బోర్డు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ఎస్ ఆర్ ప్రైమ్ కొత్తగూడెం విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ. వరదారెడ్డి గారు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అంకితభావం కృషి, పట్టుదలతో, అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని మట్టిలోని మాణిక్యాలను వెలికితీయుటలో ఎస్ ఆర్ ఎప్పుడు ముందుంటుందని ప్రకటించారు. ఉత్కర్ష్ 479/500, లికిత్ 459/500 ఇషాన్ 451/500, సుశాంత్446/500, హరీష్ 444/500 ప్రణతి 420/500 మార్కులు సాధించారని 100 % ఉతీర్ణత సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, సి జడ్ ఐ మనోజ్ చౌదరి డీజిఎం జి. లక్ష్మణరావు జోనల్ ఇంచార్జ్ సతీష్, ప్రిన్సిపల్ క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర బృందం తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు










**మన సాక్షి గొంతుక మే 13 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**

నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.విరామం లేకుండా మండలంలోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు కృషి చేశారు.వికలాంగులకు ,వృద్ధులకు తమ ఓటు వేసేందుకు పోలీస్ శాఖ తనవంతు కర్తవ్యం సక్రమంగా పూర్తి చేశారు. సహాయంగా వాలంటరీ నియమించి తగిన సదుపాయాలను ఓటర్లకు కల్పించారు.

## వివేకానంద నగర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన బి అ ర్ స్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు...



**మన సాక్షి గొంతుక/ ప్రతినిధి/కూకట్పల్లి విఠల్..**

వివేకానంద నగర్ డివిజన్ శేర్లింగంపల్లి నియోజకవర్గం లో సోమవారం ఉదయం బి అర్ స్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు పోలింగ్ కేంద్రాలనూ సందర్శించారు,ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వచ్ఛందంగా ఉపయోగించుకోవాలని సూచించారు మహిళాలు వృద్ధులు పెద్దవాళ్ళు అందరూ పొలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినయోగించుకావాలని సూచించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ పాండు గౌడ్



**గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి గొంతుక**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ పాండు గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని,ఓటు ప్రతి ఒక్కరి హక్కు అని,ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆకాంక్షించారు.అలాగే బిఆర్ ఎస్ గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, మురళి,మధుసూదన్, చుక్కల రాములు,బాబు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న వైస్ ఎంపీపీ దంపతులు

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించి టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొన్నారు



## ఓటు హక్కు వినియోగించుకున్న మ్యాకల కనకయ్య ముదిరాజ్

**గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి గొంతుక**

ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ ఎస్పార్టీ మర్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని,ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.వారితో పాటు మురళి,స్వామి,స్వామి పాల్గొన్నారు.



## కూకట్పల్లి: పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ గొట్టిముక్కల వేంకటేశ్వర రావు

**మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిధి విఠల్**




కూకట్పల్లి నియోజకవర్గం లో 121 డివిజన్ లో సోమవారం ఉదయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పోలింగ్ కేంద్రాల నూ సందర్శించారు,ఈ సందర్భంగా అదికరులను అడిగి పొలింగ్ సరళిని తెలుసుకున్నారు,వాతావరణం చల్లగా ఉన్నందున మహిళాలు వృద్ధులు పెద్దవాళ్ళు అందరూ పొలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినయోగించుకావాలని సూచించారు.

# స్వచ్ఛమైన పాలకులను ఎన్నుకోవాలంటే, ఓటే మన ఆయుధం

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో, విస్తృతంగా పర్యటించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో పాటు, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి, పోచారం కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, మెట్టు నరసింహారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలో పలుచోట్ల పోలింగ్ బూతులను పరిశీలించి బూత్ స్థాయి నాయకులకు ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా వృద్ధులను, వికలాంగులను, పోలింగ్ బూత్ వరకు కాంగ్రెస్ నాయకులు, వీల్ చైర్ లో తరలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, పోలింగ్ బూతులకు వెళ్లడానికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఒక్క ఓటు చరిత్ర గతిని మారుస్తుంది! ఒక్క ఓటు మన భవితను మారుస్తుంది!! నా ఒక్క ఓటు తో ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్యం వద్దు, మీ ఓటే ప్రజాస్వామ్యానికి బలం, కదలిరండి ఓటు వేసి మీ బాధ్యతను నెరవేర్చండి, ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఓటు అనేది ఎంతో పనిచేస్తుందని, సమాజంలో సమానత్వం కల్పించేందుకు, భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ ఓటు హక్కును కల్పించిందని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దొంతర పోయిన దేవేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, పోచారం మున్సిపల్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ యు, వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, రవీంద్రబాబు, గంధమల్ల రమేష్ గౌడ్, జాఫర్ హుస్సేన్, శశిమోహన్, గోకారం ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలకుర్తి నాగరాజుగౌడ్, సారంగండ్ల రమేష్ కుమార్, సిపిఐ నాయకులు జయచంద్ర, ఈశ్వర్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ వరికుప్పల అనిత వెంకటేష్, మధుకర్ రెడ్డి, శశికళ, పావని, వంగాల లక్ష్మి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం -అంక్షరెడ్డి

గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి గొంతుక

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు.సోమవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి లో యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని,ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఓటు మన జన్మ హక్కు అని,ఓటును వృధా చేసుకోవద్దని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్,తాజా మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న -బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి

గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో సోమవారం ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్న మర్కూక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మర్కూక్ మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్,బీజేపీ నేతలు కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి



గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో సోమవారం ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్న మర్కూక్ మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మర్కూక్ మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటేస్తేనే ప్రశ్నించే అధికారం...



మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ప్రతినిధి విఠల్...

చేవెళ్ల పార్లమెంట్ శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి 121డివిజన్ పరిధిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ 121 డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ.ప్రగతి నగర్ అధ్యక్షులు గణపతి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ రామాంజనేయులు మానయ్య మీరాబాయి ఓటు వేసిన దానికి నిదర్శనగా తమ చూపుడు వేలు మీద ఉన్న సిరా చుక్కలు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకొని సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ఓటు గెలుపు ఓటమి కాదు భవిష్యత్ భవిష్యత్తు బాట అని సూచించారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న రామకోటి రామరాజు దంపతులు

గజ్వేల్,మే,13,మనసాక్షి గొంతుక

ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నో చిత్రాలను చిత్రించి ఓటర్లకు సందేశాన్ని అందించిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కలారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు సోమవారం నాడు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ప్రతిక్కరు ఓటు విలువ తెలుసుకోవాలన్నారు.

## సొంత గ్రామంలో ఓటు వేసిన బండారు దంపతులు



గజ్వేల్,మే,13,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని జాలిగామ గ్రామంలో పిసిసి రాష్ట్ర నాయకులు బండారు శ్రీకాంత్ రావు కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చేబర్తి లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

గజ్వేల్,మర్కుక్,మే,13,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో సోమవారం ఎంపీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకున్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని,ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్యార మల్లేష్,నయీం షరీఫ్,జయరాం,తోట బాలకృష్ణ,జగదీష్,తదితరులు పాల్గొన్నారు.



TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక



మంగళవారం 14 మే 2024

# ఒక ఓటు దేశ చరిత్రను మారుస్తుంది





## గ్రామ గ్రామాన కార్యకర్తలను, నాయకులను కలిసిన మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

పోలింగ్ సమయంలో ప్రతి గ్రామాన నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి కలిసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఓటు వెయ్యడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఓటు దేశ చరిత్రను మారుస్తుందని, కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు. చమల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యమని కార్యకర్తలకు, నాయకులకు ఉత్తేజపరిచారు. చమల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఎండి మసూద్ ,బాలకిషన్ గౌడ్, జిల్లా సందీప్, మాసపేట రవీందర్ రెడ్డి,జంగిటి నరేష్, దాచేపల్లి



నర్సింగరావు, ఎద్దు హరీష్, గుర్రపు బాలరాజు ,గంగరబోయిన మహేందర్ ,చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## చెరుకు రసం పంపిణీ చేసిన సామాజిక నాయకుడు దాచేపల్లి నర్సింగరావు



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

సుమారు 100 మందికి మానవత దృక్పథంతో సామాజిక నాయకుడు దాచేపల్లి నర్సింగరావు చెరుకు రసం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ చేయడం లోనే అసలైన సంతృప్తి ఉందని అన్నారు. పేదలకు అండగా నిలవడం, ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడైనా ముందు ఉంటానని తెలియజేశారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు మధ్యాహ్నం పూట సమయంలో అత్యవసర అయితే తప్ప నాలుగు గంటల వరకు ఎండకు తిరగవద్దని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రాజేశ్వర్, జంగిటి సిద్ధులు, ఉమాకాంతం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్...



మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ప్రతినిధి విఠల్...

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి 121డివిజన్  పరిధిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ 121 డివిజన్.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ శ్రీను వెంకటేష్ సుహాష్.ఓటు వేసిన దానికి నిదర్శనగా తమ చూపుడు వేలు మీద ఉన్న సిరా చుక్కలు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వడ్లు కొంటేనే ఓటు..

- తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనకపోవడాన్ని
- తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి
- యాదాద్రి కనుముక్కులలో రైతుల ఆందోళన



**భూదాన్ పోచంపల్లి, మే 13:** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కులలో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ సోమవారం రైతులు ధర్నా చేసి గంటపాటు ఎన్నికలను బహిష్కరించారు. ధర్నాతో ఉదయం 8 గంటల వరకు 43 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. రైతులు మాట్లాడుతూ కాంటా వేసిన ధాన్యాన్ని నాలుగు రోజులుగా తరలించకపోవడంతో వర్షానికి బస్తాలు తడిచి ముద్దయ్యాయని, మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 2,800 బస్తా ల ధాన్యం ఉన్నదని, 20 రోజుల క్రితం వడ్లు తీసుకొచ్చినా నేటికీ కాంటా వేయలేదని, రవాణా సౌకర్యం కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ధాన్యం బస్తాలను తరలించేందుకు లారీలను పంపిస్తామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించి ఓటింగ్‌లో పాల్గొనేందుకు అంగీకరించారు. ధర్నా లో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, రైతులు పాక నరసింహ, నూకల లింగస్వామి, కొండల్‌రెడ్డి, కోట రామచంద్రారెడ్డి, చుక రవి, కొత్త లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అంటున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్.





మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ప్రతినిధి విఠల్...

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి 121డివిజన్ పరిధిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ 121 డివిజన్.బిజెపి పార్టీ నాయకులు ఈ సందర్భంగా మూడోసారి మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అంటున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్.ఈరోజు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రగతి నగర్ లో భారతీయ జనతా పార్టీ పట్ల మంచి స్పందన వస్తుందని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు 2 లక్షల మెజార్టీలలో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వారంపాటు తేలికపాటి వానలు

## రాష్ట్రంలో తగ్గిన ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, మే 13

వచ్చే వారం రోజుల పాటు (19వ తేదీవరకు) రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా వచ్చే ఐదు రోజులు వివిధ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. గత ఆదివారం తూర్పు మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9కి.మీ.ల ఎత్తులో కొనసాగిన ద్రోణి సోమవారం బలహీనపడిందని, ఫలితంగా తెలంగాణలో దక్షిణ, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీస్తున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది.


మరోవైపు, వాతావరణంలో మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు కొంత తగ్గుముఖం పట్టాయి. సోమవారం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు, కనిష్ఠం 23.5 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 62శాతం, వర్షపాతం 0.3 మిల్లీమీటర్లుగా నమోదైంది. సోమవారం హన్మకొండ జిల్లాలోని కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షం కురవగా, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం పడింది. మెదక్ జిల్లాలో పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురిసింది.

# ఒకే కుటుంబం ఏకంగా 1200 ఓట్లు

- అస్సాంలో తారాన్ బహదూర్‌కు అయిదు పెళ్లిళ్లు
- 12 మంది కొడుకులు, 10 మంది కుమార్తెలు
- పెద్ద ఎత్తున విస్తరించిన వారి కుటుంబం
- బహదూర్ కుటుంబ సభ్యులు మొత్తం 2500
- ఓటింగ్ అర్హులు 1200 మంది
- ఓట్ల కోసం ఆయన ఇంటి ముందు నేతల పడిగాపులు

లోక్‌సభ ఎన్నికల వేళ అస్సాంలోని సోనిట్‌పూర్ జిల్లా నేపాలి పామ్ గ్రామం ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది. ఎందుకంటే ఇక్కడ ఒకే కుటుంబంలో ఏకంగా 1200 మంది ఓటర్లున్నారు. దీంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ నేతలు గ్రామానికి క్యూ కట్టారు. గ్రామంలోని 300 కుటుంబాలు ఒకే వంశానికి చెందినవే. వారంతా రాన్ బహదూర్ తాపా వారసులు. ప్రస్తుతం వారి సంఖ్య 2500 ఉండగా, అందులో 1200 మంది ఓటర్లున్నారు. ఐదుగురు భార్యలున్న ఆయనకు 12 మంది కొడుకులు, 10 మంది కుమార్తెలు సంతానం. ఇప్పు డు వారి సంఖ్య 2500కు చేరింది.








# హైటెక్ పోలింగ్!

## మన ఎన్నికల ప్రస్థానానికి 75 ఏళ్లు

- **బ్యాలెట్ నుంచి ఈవీఎంలకు మారిన సీన్**
- **పోలింగ్ బూత్‌లలో అత్యాధునిక టెక్నాలజీ**
- **సీసీ కెమెరాలతో వెబ్ క్యాస్టింగ్ పరిశీలన**
- **అడుగడుగునా నిఘా కెమెరాల ఏర్పాటు**
- **అతి సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లతో నిఘా**
- **ఏపీ, తెలంగాణలో కొనసాగుతున్న సార్వత్రిక పోలింగ్**
- **ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు**
- **ఈ సారి ఎన్నికల బరిలో బీజీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్,**
- **బీజేపీతో జట్టుకట్టిన టీడీపీ, జనసేన,**
- **ఒంటరిగా బరిలో దిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ**
- **జూన్ 4వ తేదీన వెల్లడికానున్న ఫలితాలు**

18వ లోక్‌సభ ఏర్పాటు కోసం సార్వత్రిక ఎన్నికలు జరగుతున్నాయి. దేశంలో దశలవారీగా ఎన్నికలు జరగుతున్నాయి. ఏపీ తెలంగాణలో నాలుగో దశ పోలింగ్ ఉత్సాహంగా జరుగుతోంది. కాగా, ఈసారి ఎన్నికల సంఘం టెక్నాలజీని వినియోగించుకుంటోంది. గతంలో ఎన్నికలు ఎలా జరిగేవి.. ఇప్పుడులేటెస్ట్ వ్యయేషన్ఎంటన్నది తెలుసుకుందాం.. ఇంతకీ ఈసీని ఎప్పుడు ఏర్పాటుచేశారు? 75 ఏళ్లలో ఎన్నికల నిర్వహణలో ఎలాంటి మార్పులొచ్చాయనే అంశాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు బయటపడుతున్నాయి.

దేశం గణతంత్రంగా మారడానికి ఒక్క రోజు ముందు అంటే 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 17 సార్వత్రిక, అనేక అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతుల ఎన్నికలనూ నిర్వహించింది. ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో పోలింగ్ ప్రక్రియలో సాంకేతికంగా అనేక మార్పులు వచ్చాయి. బ్యాలెట్ బాక్సుల నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల శకంలోకి మారాం.

ఈ సారి జరిగే సార్వత్రిక ఎన్నికల సమరంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పాటు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో కలిసి ఇండియా కూటమిగా వెళ్తోంది. ఏపీలో మాత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా బరిలో దిగింది. ఇక తెలంగాణలోనూ దాదాపు ఇదే సీన్ కనిపిస్తోంది. ఇక్కడ బీఆర్ఎస్ ఒంటరిగా లోక్‌సభ బరిలో ఉండగా.. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కొన్ని చోట్ల మిత్రులుగా.. మరికొన్ని చోట్ల పోటీలో మిత్రుత్వం కనబరుస్తున్నారు. ఇక.. బీజేపీ తెలంగాణలో ఒంటరిగా తమ సత్తా నిరూపించుకోవాలని భావించింది.

### ఈసీ ప్రయాణం సాగిందిలా..

- పశ్చిమబెంగాల్ చీఫ్ సెక్రటరీగా విధులు నిర్వహించిన అప్పటి ఐసీఎస్ అధికారి సుకుమార్ సేన్.. కేంద్ర తొలి ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC)గా నియమితులయ్యారు.
- ఈసీ ఏర్పాటైన దాదాపు రెండు నెలల తర్వాత 1950 మార్చి 21న ఆయన సీఈసీగా బాధ్యతలు చేపట్టారు.
- 195151, 1957లో జరిగిన తొలి రెండు సార్వత్రిక ఎన్నికలను సుకుమార్ సేన్ పర్యవేక్షించారు.
- భారత ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో సుకుమార్ సేన్ చెరగని ముద్ర వేశారు.
- ప్రస్తుతం ఎన్నికల కమిషన్‌లో ఉన్న విధివిధానాల్లో 80శాతం ఆయన తీసుకొచ్చినవే.
- 195152లో 489 స్థానాలకు జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో స్టీల్ బ్యాలెట్ బాక్సులను వినియోగించారు.
- 70వ దశాబ్దం చివరలో ఈవీఎంలను రూపొందించారు.
- 1999లో కొన్ని పార్లమెంటరీ నియోజకవర్గాలకు వాటిని విస్తరించారు.
- 2004లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 543 పార్లమెంటరీ స్థానాల్లో 10లక్షలకు పైగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)లను వినియోగించారు.
- తొలి ఎన్నికల నుంచే ఎన్నికల గుర్తులను తీసుకొచ్చారు.
- 195152 ఎన్నికల్లో గుర్తుల కోసం ఈసీ ఎంఎస్ సేథి అనే ఆర్టిస్ట్‌ను నియమించింది.
- రోజువారీ పనుల్లో ఉపయోగించే వస్తువులైతే ఓటర్లు సులువుగా గుర్తుపట్టడమే గాక, ఎక్కువ కాలం గుర్తుంచుకోగలరని ఆయన అధికారులకు తెలిపారు.
- దీనికోసం పెన్సిల్‌తో ప్రత్యేకంగా స్కెచ్‌లు వేశారు.
- తొలి ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 27,527 పోలింగ్ కేంద్రాలను మహిళలకు రిజర్వ్ చేశారు.
- ఆ తర్వాత నుంచి దివ్యాంగులకు వీల్‌ఛైర్ సౌకర్యం, అంధులకు బ్రెయిలీ ఓటర్ స్లిప్‌లు, బ్రెయిలీలో ఈవీఎంలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు.
- మాజీ సీఈసీ టీఎన్ శేషన్ హయాంలో 1993లో తొలిసారిగా ఓటరు గుర్తింపు కార్డుల జారీ విధానాన్ని ప్రవేశపెట్టారు.
- తొలి నాళ్లలో సాధారణ పేపర్‌పై నల్ల సిరాతో ఓటర్ ఐడీలను ప్రింట్ చేసి లామినేట్ చేసేవారు.
- ఆ తర్వాత 2015 నుంచి కలర్ వెర్షన్‌లో డిజిటలైజ్డ్ ఫొటోతో ఈ గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నారు.
- ఎన్నికల ప్రకియలో పారదర్శకతను మరింత మెరుగుపర్చేందుకు 2013లో ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (VVPAT)ను ప్రవేశపెట్టారు.
- ఇందుకోసం 1961నాటి ఎన్నికల నిర్వహణ నిబంధనల చట్టంలో సవరణలు చేశారు.
- 2014 లోక్‌సభ ఎన్నికల నుంచి 'నోటా (None of the Above)' ఓటు ఆప్షన్‌ను తీసుకొచ్చారు.
- తొలి సార్వత్రిక ఎన్నికల్లో 17.3 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- 2019 నాటికి ఆ సంఖ్య 91.19 కోట్లకు పెరిగింది.
- గత సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 67.4 శాతం పోలింగ్ నమోదైంది.
- ప్రస్తుతం దేశంలో దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఇటీవల ఎన్నికల సంఘం వెల్లడించింది.
- ఏప్రిల్‌మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ తేదీలు వెల్లడించింది.
- మే 13న నాలుగో విడత ఎన్నికలు తెలంగాణ, ఏపీతో సహా దేశంలోని 96 లోక్‌సభ నియోజకవర్గాల్లో జరగుతున్నాయి.
- జూన్ 4 ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. అదే రోజు ఫలితాలు విడుదల చేస్తారు.

# ఎన్నికల విధుల్లోనే గుండెపోటు

### ఆసుపత్రికి తరలించేలోపే కన్నుమూత

లోక్ సభ ఎన్నికల విధులకు హాజరైన ఓ ఉద్యోగి పోలింగ్ బూత్ లో సడెన్‌గా కుప్పకూలాడు. తోటి ఉద్యోగులు, ఓటర్లు స్పందించి ఆసుపత్రికి తరలించేలోగానే తుదిశ్వాస వదిలాడు. గుండెపోటు కారణంగా ఆయన చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ విషాదం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో సోమవారం జరిగింది. అశ్వారావుపేట పరిధిలోని నెహ్రూ నగర్ పోలింగ్ బూత్ లో శ్రీకృష్ణ అనే ఉద్యోగి ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి పోలింగ్ ఏర్పాట్లలో ఉన్న శ్రీకృష్ణ.. ఓటింగ్ మొదలయ్యాక జనాలకు ఇబ్బంది కలగకుండా, పోలింగ్ సాఫీగా జరిగేలా చూస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీకృష్ణ ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. గుండె నొప్పితో పడిపోయిన శ్రీకృష్ణకు సపర్యలు చేసిన మిగతా ఉద్యోగులు.. ఆయనను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే చనిపోయాడని, మరణానికి కారణం గుండెపోటు అని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఎనిమిది మంది మావోయిస్టుల మృతి
- ఇంకా కొనసాగుతున్న కాల్పులు

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. సెమ్రా ప్రాంతంలో సోమవారం జరిగిన ఈ ఎన్ కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయినట్టు సమాచారం. సుక్మా జిల్లా బోటెతంగో ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు అక్కడికి వెళ్లి, స్థానిక పోలీసులతో కలిసి కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా మావోయిస్టులు తారసపడటంతో ఎదురు కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఈ కాల్పుల్లో ఎనిమిది మంది మరణించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయి.



# నాలుగో దశ ప్రశాంతం

- **3 గంటల వరకు 54 శాతం ఓటింగ్**
- **ఉత్తరప్రదేశ్‌లో భారీ పోలింగ్**
- **జమ్మూలో మందకొడిగా పోలింగ్**

| | |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 56.26 |
| బీహార్ | 50.4 |
| జమ్మూ కాశ్మీర్ | 31.01 |
| జార్ఖండ్ | 58.2 |
| మధ్యప్రదేశ్ | 60.4 |
| మహారాష్ట్ర | 50.8 |
| ఒడిశా | 56.80 |
| తెలంగాణ | 57.3 |
| ఉత్తరప్రదేశ్ | 60.1 |
| పశ్చిమ బెంగాల్ | 68.05 |

లోక్‌సభ ఎన్నికల నాలుగో దశలో 10 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న 96 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు ఏకకాలంలో ఓటింగ్ జరగుతుంది. దీంతో పాటే ఒడిశాలోని 28 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ నాలుగు గంటలకు ఏజెన్సీ ప్రాంతాల్లో ముగియగా.. మిగతా చోట్ల సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం 4వ దశలో జరిగే ఎన్నికల్లో 10 రాష్ట్రాలు/యూటీల నుంచి మొత్తం 1,717 మంది అభ్యర్థులు భవితవ్యం తేల్చుకోనున్నారు. కాగా, మూడు గంటల వరకు దేశంలో 54 శాతం పోలింగ్ నమోదైంది. వివిధ రాష్ట్రాల్లోని పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.

# ప్రశాంతంగా ఎన్నికలు..

## తుది పోలింగ్ శాతం రేపు వెల్లడిస్తాం

## సీఈవో వికాస్‌రాజ్

హైదరాబాద్,

రాష్ట్రంలో ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో 70శాతం వరకు పోలింగ్ నమోదయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నట్లు సీఈవో వికాస్‌రాజ్ వెల్లడించారు. కానీ తుది పోలింగ్ శాతం మంగళవారం విడులయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రాత్రి వరకు కూడా కొన్ని పోలంఇగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి ఉన్నారని, పోలింగ్ శాతం సిద్ధం చేసేందుకు సమయం పడుతుందని తెలిపారు. అయితే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. తుది ఓటింగ్ శాతం ఎంతనే వివరాలను మంగళవారం వెల్లడిస్తామని తెలిపారు. పోలింగ్ సందర్భంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలు కారణాలపై 38 కేసులు నమోదు చేసినట్లుగా తెలిపారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పోలింగ్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడిన వికాస్‌రాజ్ రాష్ట్రంలో పోలింగ్ శాతం సంతృప్తికరంగా నమోదైందని పేర్కొన్నారు. సోలింగ్ ముగిసిన తర్వాత జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాల్లోనే ఈవీఎంలు తరలిస్తామన్నారు. మొత్తంగా రూ. 330 కొట్ల సొత్తు స్వాధీనంఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి రూ. 330 కోట్లు సొత్తు స్వాధీనం చేసుకున్నట్లుగా సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 వందల కేంద్రాల్లో పోలింగ్ రాత్రి వరకూ కొనసాగుతోందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. ఈవీఎంలు తెల్లవారుజాము వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరతాయని తెలిపారు. కచ్చితమైన పోలింగ్ శాతం



మంగళవారం మధ్యాహ్నం వరకు తెలుస్తుందన్నారు. పోలింగ్ పై మంగళవారం స్క్రూటినీ ఉంటుందని, ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమైతే మంగళవారంనాడ్ను తెలుస్తుందని వివరించారు. ఆయన ఎస్ఆర్‌నగర్‌లోని ఆదర్శ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఓటర్లు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకుంటున్నట్లు చెప్పారు. ఓటు హక్కు ఉన్నవారు బాధ్యతగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఉదయమే పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత జాప్యమైందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి 6 గంటల 30 నిమిషాల మధ్య రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించారని చెప్పారు. అనంతరం మెయిన్ పోలింగ్ ప్రారంభమైందని పేర్కొన్నారు. 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ ముగిసిందని వెల్లడించారు.



# స్టన్నింగ్ ఔట్‌ఫిట్

**దిశా పటాని**

బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని మరోసారి సోకుల వల వేసింది. అయితే ఈ సారి ఏకంగా బాడీ అవుట్ ఫిట్ అంతా చూపిస్తూ రచ్చ చేసింది. తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోస్ చూసి కుర్రకారు మతిపోతోంది.ఎద అందాలను హైలైట్ చేస్తూ కెమెరా ముందు శృతిమించింది దిశా పటాని. అమ్మడి లేలేత ప్రాయాన్ని చూసి నెటిజన్లు ఓ రేంజ్ కామెంట్స్ చేస్తున్నారు. దిశాపై రొమాంటిక్ బాణాలు వదులుతూ ఎంజాయ్ చేస్తున్నారు.అందాల గాలం వేస్తూ ఫాలోయింగ్ పెంచుకోవడంలో ముందు వరుసలో ఉంటుంది దిశా పటాని. తరచూ బికినీల్లో కనిపిస్తూ అభిమానుల మతి పోగొడుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ అమ్మడు తన ఇన్స్ స్టా వేదికగా షేర్ చేసిన కొన్ని ఫొటోస్ నెట్టింట హీటు పెంచాయి. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ తో దిశా డేటింగ్ వ్యవహారం బాలీవుడ్‌లో ఎప్పటికీ హాట్ టాపికే. ఈ ఇద్దరికి సంబంధించిన ఎన్నో ఫొటోస్ ఆన్ లైన్ మాధ్యమాలపై వైరల్ అయి జనాల్లో పలు చర్చలకు తావిచ్చాయి.లోఫర్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైన దిశా పటాని.. ఇక్కడి ఆడియన్స్ పల్స్ పట్టేసింది. వెండితెరపై గ్లామర్ ట్రీట్ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది. మరిన్ని తెలుగు సినిమాల్లో అవకాశాలు పట్టేయాలని దిశా గట్టిగానే ప్రయత్నిస్తోంది.



**'పెళ్లి చూపులు'..** ఆ మధ్య తెలుగులో వచ్చిన ఈ షో గుర్తుందా? 14 మంది అమ్మాయిలతో యాంకర్ ప్రదీప్ లీడ్ గా ఆ షోను ఒక ఛానల్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ షో టైటిల్ ను తెలుగమ్మాయి జ్ఞానేశ్వరి కాండ్రేగుల సొంతం చేసుకుంది. ! ఇక షార్ట్ ఫిల్మ్ లు చేసుకుంటూ కెరీర్ స్టార్ట్ చేసిన జ్ఞానేశ్వరి.. పెళ్లి చూపులు షోతో పాపులర్ అయింది. ఇండస్ట్రీలో అనేక అవకాశాలు అందుకుంది. హీరోయిన్ గా 'మిస్టర్ అండ్ మిస్' మూవీ చేసింది. ఆ తర్వాత 'నీ జతగా', 'మాయలో', 'చక్రవ్యూహం' వంటి పలు చిత్రాల్లో కనిపించి తన నటనతో ఆకట్టుకుంది సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది ఈ బ్యూటీ. తన ఫాలోయింగ్‌ను ఓ రేంజ్ లో పెంచుకుంటోంది తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసి.. అందరి చూపు తనవైపు తిప్పుకుంది జ్ఞానేశ్వరి కాండ్రేగుల. 'మీ కళ్ళలోకి తిరిగి చూస్తున్నాను!' అంటూ క్యాప్షన్ ఇచ్చి వయ్యారాలు ఒలకబోసింది. అందాలన్నీ కనిపించేలా శారీ కట్టుకుని మాయ చేస్తోంది. నడుము మడతపై వడ్డాణం పెట్టుకుని.. అందరి ఫోకస్ అక్కడ పడేలా హొయలు ఒలికిస్తోంది. ఓరగా చూస్తూ నెటిజన్లను ఫిదా చేస్తోంది. ప్రస్తుతం జ్ఞానేశ్వరి పిక్స్ చూసిన కుర్రాళ్లు అల్లాడిపోతున్నారు. నడుమును మరీ అంత వయ్యారంగా చూపించాలా అమ్మడు అంటూ కామెంట్లు పెడుతున్నారు.




• జ్ఞానేశ్వరి కాండ్రేగుల

## నడుము మడతలలో సొగసు

# కలర్ ఫుల్

సినీ రంగంలో ఉన్న నటీనటుల వారసులు ఏ రేంజ్‌లో హైలైట్ అవుతూ ఉంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా తెలుగులో ఉన్న కొందరు యాక్టర్ల పిల్లలు చిన్న వయసులోనే పాపులర్ అవుతున్నారు. అందులో ప్రముఖ నటి సురేఖ వాణి కుమార్తె సుప్రిత ఒకరు.సినీ జంటగా పేరున్న సురేష్ తేజ - సురేఖ వాణి కుమార్తెగా సుప్రిత చిన్న వయసులోనే ప్రపంచానికి పరిచయమైంది. అందుకు తగ్గట్లుగానే ఈ అమ్మడు తనదైన టాలెంట్లను చూపిస్తూ ఫేమస్ అయింది. యూట్యూ బర్‌గా సుప్రిత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే, అందంతోనూ అందరినీ మాయ చేస్తోంది. దీంతో సుప్రిత తెలుగు రాష్ట్రాల్లోని కుర్రాళ్లకు క్రష్‌గా మారింది.2019లో వచ్చిన 'మనీ మైండెడ్ గర్ల్‌ఫ్రెండ్' అనే షార్ట్ ఫిల్మ్‌తో సుప్రిత నటిగా ఎంటరైంది. ఇందులో తనదైన యాక్టింగ్‌తో పాటు గ్లామర్‌తోనూ అందరినీ అలరించింది. తద్వారా మంచి పేరును కూడా సంపాదించుకుంది.కెరీర్ ఆరంభంలోనే సుప్రిత 'అవర్స్ వర్సెస్ అదర్స్', 'వెళ్లిపో', 'గాయత్రి పోతే పోవే' అనే కవర్ సాంగ్‌లు చేసి యూట్యూబ్‌లో సంచలనంగా మారిపోయింది.అందంతో పాటు యాక్టింగ్, డ్యాన్స్‌లోనూ రాణిస్తోన్న సుప్రితను సినీ రంగానికి పరిచయం చేయాలని తల్లి సురేఖ వాణి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇలా ఇప్పుడు హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది.సుప్రిత ఎనలేని పాపులారిటీని సొంతం చేసుకోవడానికి ఆమె డేటింగ్ వ్యవహారాలు కూడా కారణం అని తెలిసిందే. ముఖ్యంగా ఈ అమ్మడు ఓ యంగ్ హీరోతో లవ్‌లో ఉందని ఎన్నో వార్తలు వైరల్ అయ్యాయి.ప్రముఖ సినీ నటి కూతురిగా ప్రపంచానికి పరిచయం అయినప్పటికీ.. సుప్రిత ఫేమస్ అవడానికి మాత్రం సోషల్ మీడియానే కారణం అని తెలిసిందే. అందుకే ఈ అమ్మడు ఇందులో యమ యాక్టివ్‌గా ఉంటోంది.ఎన్నో ఏళ్లుగా సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హల్చల్ చేస్తోన్న యంగ్ బ్యూటీ సుప్రిత.. అప్పడప్పుడూ అందాలను ఆరబోస్తూ విపరీతంగా రచ్చ చేస్తోంది.



# హీటెక్కించే గ్లామర్

తెలుగు ప్రేక్షకులకు కొత్త బంగారు లోకం సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్వేతా బసు ప్రసాద్. ఈ అమ్మడు దూరదర్శిని సీరియల్స్ లో బాల నటిగా నటించడం ద్వారా కెరీర్ ను ఆరంభించింది. బెంగాలి, తెలుగు, తమిళ భాషల సినిమాలతో పాటు హిందీ లో కూడా నటించి మెప్పించింది. టాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త బంగారు లోకం సినిమాలో నటించడం ద్వారా హీరోయిన్ గా దగ్గర అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే స్టార్ గా గుర్తింపు దక్కించుకుంది. కానీ ఈ అమ్మడికి అదృష్టం కొనసాగలేదు. ఈమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడటంతో ఆఫర్లు కనుమరుగయ్యాయి. కొన్నాళ్లు ఉత్తరాదిన సందడి చేసిన ఈ అమ్మడు మళ్లీ సౌత్ లో కూడా కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఆ మధ్య బొద్దుగా కనిపించిన శ్వేతా బసు ఈ మధ్య కాలంలో చాలా సన్నగా నాజూకుగా తయారు అయ్యింది. ఇంతటి అందం స్టార్ హీరోయిన్స్ కి కూడా అసాధ్యం అంటూ ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్రాప్ టాప్ లో క్లీ వేజ్ అందాలను చూపిస్తూ ఈ అమ్మడు చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ అంటూ శ్వేతా బసు గురించి నెటిజన్స్ తెగ మాట్లాడుకుంటున్నారు.






# జాన్వీ.. మహి 6

అలనాటి అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అద్భుతమైన అందాలు కలిగిన ఈ బ్యూటీ చీరలో అందాలు ఆరబోసింది. అదిరిపోయే ఫోజులు పెడుతూ దిగిన ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రంలో హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ.అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు.ధడక్ చిత్రంతో హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది ఈ బ్యూటీ. ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయినా.. జాన్వీకి మంచి పేరు వచ్చింది.ఇక హిందీలో పలు సినిమాలు చేసినా.. శ్రీదేవి రేంజులో మాత్రం స్టార్డమ్ రాలేదు.ఇక శ్రీదేవికి స్టార్డమ్ తెచ్చిపెట్టిన ఇండస్ట్రీ తెలుగు. ఈ ముద్దుగుమ్మ సైతం తెలుగులో అడుగుపెట్టేందుకు సిద్ధమైంది.అది కాకుండా రామ్ చరణ్ ఆర్సీ 16 లోనూ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ రెండు సినిమాల నుంచి పోస్టర్స్ ఇటీవల రిలీజ్ అయి ఆకట్టుకుంటున్నాయి.ఓవైపు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ జూనియర్ శ్రీదేవి జాన్వీ యాక్టివ్ గా ఉంటుంది.తనకు సంబంధించిన ఫొటోలతో పాటు పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలను అభిమానులతో పంచుకుంటుంది. అందాల జాన్వీ కపూర్ ప్రస్తుతం మిస్టర్ అండ్ మిసెస్ మహి ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రాజ్ కుమార్ రావు ఈ చిత్రంలో కథానాయకుడు. క్రికెట్ నేపథ్యంలో ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఇదని జాన్వీ ప్రచారం చేస్తోంది. ఇటీవల ఐపీఎల్ మ్యాచ్‌లు సహా వీలున్న ప్రతి వేదికపైనా జాన్వీకపూర్ తనదైన శైలిలో ప్రచారం చేస్తోంది. మహి ప్రచారానికి స్పందన అద్భుతం. మరోవైపు మహి థీమ్డ్ డిజైనర్ డ్రెస్ లు కుర్రకారు హృదయాల్ని హత్తుకుంటున్నాయి. తాజాగా జాన్వీ కపూర్ ధరించిన డిజైనర్ శారీ యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. ఎర్ర కోక.. బులుగు అంచు.. కాంబినేషన్ ఎరుపు రంగు డిజైనర్ రవికెలో జాన్వీ ఎంతో అందంగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. జాన్వీ మునుపటి కంటే సంథింగ్ స్పెషల్ గా ఉందంటూ పొగిడేస్తున్నారు ఫ్యాన్స్.